

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 119 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 30, మార్చి 2026 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# అడ్డగోలు భూతులతో..
# అసెంబ్లీ సమావేశాలు !






- ప్రజాసేవను మర్చిపోయి స్కాములపై కొట్లాడుకుంటున్నారు
- స్కీముల పేరు మీద స్కాముల లొల్లీలు
- నువ్వింత దోచావు అంటే నువ్వేంత దోచావు అంటూ బాహా భాహి మాటలు
- పరస్పర విమర్శలు పార్టీల లేఖలపై లిఖితపూర్వక రాతలు
- అసెంబ్లీ సమావేశాల పేరుమీద ప్రజా సొమ్మును దుర్వినియోగ పరుస్తున్నారు
- ఎవరి గొప్పలు వారు చెప్పుకో నీకేనా అసెంబ్లీ సమావేశాలు
- ప్రజలకు నిత్యవసరాలు అందక మల్లగల్లోల పడుతున్నారు
- భూభారతిలో దోపిడీ లేదు సీఎం రేవంత్ రెడ్డి
- ధరణిలో అవకతవకలు లేవు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు
- మైనింగ్ కుంభకోణంలో మీరెంత అంటే మీరెంత అంటూ లొల్లి
- తెలంగాణ సమాజం సూక్ష్మంగా పసిగడుతుందని బెడదే లేదు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ శాసనసభ సమావేశాల్లో గందరగోళం నెలకొల్పబడుతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా విమర్శించారు. ప్రజాధనంతో అత్యంత ఖరీదైన సొమ్మును వెచ్చిస్తూ తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ఖర్చు చేస్తూ ప్రజా ప్రయోజనార్థం, తెలంగాణ ప్రజల అభివృద్ధికి సంబంధించిన విషయాలపై సమిష్టిగా చర్చించుటకు తెలంగాణ ప్రజలకు లాభం చేయడం కోసం ఏర్పాటు చేయబడిన సమావేశాలు మాటల యుద్ధంతో మొదలై విమర్శనాత్మకంగా మారి నువ్వేంత అంటే నువ్వేంత అంటూ తీవ్రంగా విమర్శించుకునే స్థాయికి సమావేశాలు చేరిపోయాయని వాటి వల్ల తెలంగాణ ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం లేదని నాయకుల తీరును తప్పుపట్టారు. తెలంగాణలోని అన్ని రకాల సభలకు చెందిన సమావేశాలలో పలు రకాల బాధ్యతలను దళితులకు, షెడ్యూల్ కులాల వారికి అప్పగించి తమ నిజాయితీని కనపరచమని మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి మాటల్లో, చేతల్లో, అమల్లో, రాష్ట్రంలో షెడ్యూల్ కులాలకు జరుగుతున్న ఇబ్బందుల్లో ప్రజలు పడుతున్న

- మిగతా 2లో..

## మాంసం ప్రియులకు షాక్..

**ఏప్రిల్ 1 నుంచి చికెన్ అమ్మకాలు బంద్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణలో మాంసం ప్రియులకు ఇది షాకింగ్ న్యూస్. రాష్ట్రంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి చికెన్ దుకాణాలు మూతపడనున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ తగ్గించి తమను నష్టాలకు గురిచేస్తున్నాయని ఆరోపిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా బంద్ పాటించాలని తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని చికెన్ సెంటర్ల నిర్వాహకులు బంద్‌కు మద్దతు ప్రకటించారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ కళాశాల మైదానంలో నిన్న చికెన్ సెంటర్ల నిర్వాహకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పౌల్ట్రీ కంపెనీలు తమకు రావాల్సిన మార్జిన్‌ను ఏకపక్షంగా తగ్గించి దౌర్జన్యానికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. దీనివల్ల వ్యాపారం చేయడం కష్టంగా మారిందన్నారు. తగ్గించిన మార్జిన్‌ను తిరిగి సవరించి, తమకు న్యాయం చేసే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ బంద్‌లో రాష్ట్రంలోని అన్ని చికెన్ సెంటర్లు పాల్గొంటాయని తెలిపారు. ఈ సమావేశంలో చికెన్ సెంటర్ల నిర్వాహకులు సభాపతి, కాజా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి

గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన



2

## వికారాబాద్ పెట్రోల్ దాడి

**- చికిత్స పొందుతూ సర్పంచ్ కుమారుడు మృతి**


2

## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతంలో 15 శాతం కట్

తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుకు ఆమోదం



2




## శ్రీవిద్య "ఉసురు "ఊరికే" పోదు

- అధికారులది అంతా "ఇస్తా" రాజ్యం నడుస్తుంది
- శ్రీవిద్య మరణాంతరం భయంకరమైన అబండాలు వేయిస్తున్నది ఎవరు
- అధికారుల విచారణకు ముందు ప్రాథమిక చర్యలు ఎక్కడ
- కమిటీ నివేదికను ఎందుకు గోప్యంగా దాస్తున్నారు
- అధికారుల మౌనం వెనకాల ర్యాగింగ్ ను బలపరచాలని ఆలోచనలు ఉన్నాయి
- బంగారు బిడ్డ ప్రాణం పోయాక అడ్డగోలు అబద్ధాలతో రాజకీయాలాడుతున్నారు
- అధికారులే తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి
- ఇట్టి దుర్మార్గమైన పనికి ర్యాగింగ్ కమిటీ బాధ్యత వహించాలి
- అధికారుల తపనంత అసాంఘిక శక్తుల్ని కాపాడడం కోసమేనా
- "వా"యువేగంగా దుష్ప్రచారాలు చేయిస్తున్నారు
- చర్యల విషయంలో మాట తప్పిన రిజిస్ట్రార్



3

# అడ్డగోలు "భూతులతో" అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

బాధలను తెలంగాణ సమాజం మొత్తం గమనించాలని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తుండగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోని ప్రధాన అంశాలైన నీళ్లు, నిధులు, నియామకాలు,ఇప్పటివరకు అనుకున్న స్థాయిలో ప్రజలకు చేరువవ్వలేదనేది స్పష్టంగా కానవస్తుందన్నారు.విద్య, వైద్యం, ఉపాధి, మూలన పడుతున్నాయని వాటిని పట్టించుకోలేని తాజా మాజీ ప్రభుత్వాలు పేద ప్రజల జీవితాలతో చెలగాటాలాడుతున్నాయని తీవ్రంగా హెచ్చరించారు.కేవలం ప్రజాప్రయోజనం కోసం మాత్రమే పనిచేస్తామని అధికారంలోనికి వస్తున్న ప్రభుత్వాలు ప్రజలకు తెలుపుతున్న వాస్తవాలు ఏమోగాని ప్రభుత్వ అధికారిక కార్యాలయాల నుండి పేపర్ లెక్కల్లో ఉన్న పరిపాలన భౌతికంగా కనిపించడం లేదని దానిని నాయకులు పసిగట్టకపోవడం తీవ్ర విచారకరమన్నారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని తెలుస్తున్న ప్రతి సందర్భంలో ముక్కు పచ్చులారని పేద ప్రజలు ఏదో లబ్ధి జరగబోతుంది అంటూ ప్రభుత్వ ప్రతిపక్షాలు వాళ్లకు మేలు చేయబోతున్నాయంటూ తెగ గాబరపాటుతో, ఆత్రుతంగా ఎదురుచూస్తున్న సందర్భంలో అసెంబ్లీ సమావేశాలు వాళ్లను తీవ్రమైన నిరాశకు గురిచేస్తుండటమే కాకుండా వాళ్లపై అప్పుల భారాన్ని మోపుతుండడం ఏమాత్రం తట్టుకోలేకపోతున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రజలు చెల్లిస్తున్న పనులతో ప్రభుత్వాలను నడిపిస్తూ ఆర్థిక లావాదేవీలను ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు అనుగుణంగా మలుచుకుంటూ అభివృద్ధి అనే పదాన్ని ఆమడ దూరాన పెడుతూ ప్రజలను ఎక్కడలేని మభ్యపెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తుండగా ప్రజా పాలన ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష సాధింపులు తప్ప ప్రజలకు పెద్దగా చేసింది ఏమీ లేదని ప్రతిపక్ష పార్టీలు బహిరంగంగా విమర్శలు గుప్పిస్తుండగా మరోవైపు ప్రధాన ప్రతిపక్షంలోవున్న బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజాధనాన్ని తెలంగాణ ఆస్తులను తెలంగాణ సంపాదనను దోచుకుందని ప్రభుత్వం తరఫున మంత్రులు ముఖ్యమంత్రితో సహా గంభీరమైన స్వరంతో అసెంబ్లీ సభ దద్దరిలేలా మొత్తుకుంటున్నారన్నారు.

ప్రభుత్వ వాదనలు ప్రతిపక్ష పార్టీల వాదనలు వాదోపవాదనలుగా మారి తెలంగాణ రాష్ట్రంలో జరిగిన స్కామ్ లన్ని అసెంబ్లీ సమావేశాల చర్చల రూపంలో వెలుగులోనికి వస్తున్నాయని వాటిని ప్రజలంతా జాగ్రత్తగా గమనించాలని గుర్తు చేశారు.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై వడ్డీతో కూడిన చర్యలు చేపడుతూ గత ప్రభుత్వ హాయంలో జరిగిన ప్రజా సంక్షేమాలపై ప్రాజెక్టుల నిర్మాణాలపై అవినీతి మరకలు వేసి కేసులు కట్టి పలు రకాల కేసులలో సిట్లు వేస్తూ ప్రతిపక్ష నేతలైన కల్వకుంట్ల తారక రామారావు తన్నీరు హరీష్ రావు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై వివిధ రకాల కేసుల విచారణను కొనసాగిస్తున్నారని వాటి ఫలితం ఏ విధంగా ఉన్నా భారతదేశంలో అత్యంత క్రిమినల్ నేర చరిత్ర కలిగిన రాజకీయ నాయకుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ప్రతిపక్షాలు కేంద్రం విడుదల చేసిన ముఖ్యమంత్రుల నేరచరిత్ర ఆధారాలను ముఖ్యమంత్రులపై ఉన్న కేసుల చిట్టాలను బయట పెడుతూ ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఓటుకు నోటు కేసుకు సంబంధించిన ఆధారాలన్నీ షార్ట్ సర్క్యూట్ పేరుతో కాల్చివేసి,చీల్చివేసి కేసుల నుండి బయటపడాలనే ఉద్దేశం కలిగి ఉండటమే కాకుండా అదే రకమైన కేసులను ఇతర వ్యక్తులపై పురమాయించడం కోసం అధికార పదవిని ప్రభుత్వ పరపతిని ఉపయోగించుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాల పేరు మీద 18 స్కాములకు పాల్పడిందని బీఆర్ఎస్ ప్రభుత్వం సాక్షాత్తు సభల్లో ఆరోపిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అధికారిక లేఖపై లిఖితపూర్వకంగా రాసి క్షేత్రస్థాయి విచారణ జరపాలని సభాపతికి ఇచ్చారని గుర్తు చేశారు.ఇంతలోనే కాంగ్రెస్ ప్రభుత్వ నేతలు ప్రజాప్రతినిధులు మంత్రులు ముఖ్యమంత్రులతో సహా గత ప్రభుత్వంలోని స్కాములపై రెచ్చిపోతూ సభా విచారణ కోరితే క్షేత్రస్థాయి విచారణకు ఆదేశించడానికి ప్రతిపక్ష నేతలు సానుకూలమా అంటూ సవాలు విసురుతూ సిబిసిఐడి, సిబిఐ, ,సిఐడిలచే విచారణ జరిపించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ అసెంబ్లీ సాక్షిగా హెచ్చరిస్తుండడం ప్రభుత్వం ప్రతిపక్షాల ఆదిపత్య పోరు పరాకాష్టకు చేరిపోయిందని చివరకు అసెంబ్లీ సమావేశాలపై మేధావులతో పాటు ప్రజాసంఘాలతో పాటు విద్యార్థి సంఘాలతో పాటు మేధావులు సామాన్య ప్రజలు రైతులు సైతం చీకొట్టే విధంగా మాటల దాడి సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సమావేశాలకు ఖర్చు చేస్తున్న ప్రతి పైసా పేదలదేనని పేదలకు చెందాల్సిన అభివృద్ధి మాత్రం పక్కదారి పడుతుందని అదంతా ప్రాజెక్టు రూపంలో ప్రభుత్వ అధికారిక సమావేశాల రూపంలో అభివృద్ధి పనుల కాంట్రాక్ట్ పనుల కోసం కేటాయించే నిధుల రూపంలో దారిమల్లుతుందని అందువల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అరకొరగా అమలుపరుస్తూ ప్రశ్నిస్తున్న వ్యక్తులను దబాయిస్తుండటమే కాకుండా దాడులు చేయిస్తూ బెదిరింపులకు పాల్పడుతుందని,కరుడుగట్టిన కేసులు కట్టిస్తున్న విధానాలను ప్రతిపక్షం నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారని తెలంగాణ ప్రజలకు గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోచుకున్న బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రతిపక్ష సభ్యులకు నేతలకు ప్రతినిధులకు గట్టి వార్నింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారిందన్నారు.వాస్తవ అవాస్తవాలు గమనించాల్సిన తెలంగాణ ప్రజలు పేదలకు జరుగుతున్న అన్యాయం పట్ల మాత్రం ఎవరూ స్పందించడం లేదని దానివల్ల పేదల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని మదనపడ్డారు.బలిసినోడు బలుపెక్కికొట్టుకుంటుంటే పేదవాడు బువ్వ కోసం అలుమట్టిస్తున్నట్లుగా తెలంగాణ ప్రజల బ్రతుకులు దిగజారిపోతున్నాయని బాధపడ్డారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు చేసిన ప్రయోజనాలను మాత్రమే పత్రికాముఖంగా గాని మీడియా ముఖంగా గాని సభాముఖంగా గాని సమావేశాల ముఖంగా గాని బహిరంగ సమావేశాలు ముఖంగా గాని అసెంబ్లీ సమావేశాల చర్చ మూలంగా గాని ప్రభుత్వం అధికారికంగా కొనసాగిస్తున్న ప్రతి సమావేశాల మూలంగా గాని ప్రకటించుకునే అవకాశం ఉంటుండగా తెలంగాణ ప్రజల దరిద్రం ఏమోగానీ ప్రభుత్వాలు చేసిన వాటికన్నా చేయనివే ఎక్కువ వెలుగులోనికి వస్తున్నాయని వాటన్నిటిని స్వార్థపరులు వాళ్ల వాళ్ల స్వప్రయోజనాల కోసం ప్రచారాలను చేస్తూనే ఉన్నారని అందులో ప్రధానంగా ముఖ్య పాత్ర పోషిస్తున్నది మీడియానేనని తీవ్రంగా హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలోని భూసంపదను దోచుకున్న మూర్ఖులు ఎవరు అంటూ తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ధరణి పేరున దోచుకున్న భూములు ఎవని పాలయ్యాయని తెలుపుతూనే భూభారతి పేరు మీద దోచుకుంటున్న భూ బకాసురులు ఎవరంటూ తెలంగాణ ప్రజలు నిలదీస్తున్నారని హెచ్చరించారు.పేద ప్రజల భూములను దోచుకొని వేలకోట్ల రూపాయలు లక్షల కోట్ల రూపాయలు సంపాదించి ఆకాశంలో మేడలు మిద్దలు 'కట్టుకుంటారో తెలియదు గాని తెలంగాణ భూమాతను దోచుకొని బతికి బట్టకట్టరన్న సంగతిని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు.అధికారం దక్కినోడాల్లా భూములు కబ్జా చేసుకుంటూ పోతే తెలంగాణ భూములు ఎవరు రక్షిస్తారంటూ నాయకులను ప్రభుత్వాలను నిలదీశారు.ప్రభుత్వ భూములను కాపాడుతాం అంటున్నాడే కబ్జాలు పెడుతున్నాడని అందులో ప్రభుత్వ పక్షం ప్రతిపక్షం ఉన్నపక్షం లేని పక్షం ఏమీ లేదని ప్రాంతం లోపటోడు ప్రాంతం బయటోడు భూకబ్జాలు అనేసరికి ఫైవ్ స్టార్ హోటల్స్ నుండి మొదలుకొని బయట రాష్ట్రాల్లో రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ కాగితాలు, కతుపలు తయారు చేసుకుంటూ అధికారులను బదునాంపాలు చేస్తున్నారని ఈ సందర్భంగా హెచ్చరించారు.భూ కబ్జాలలో ప్రజాప్రతినిధులు మంత్రులు నాయకులు చివరకు భూకబ్జాలకు పాల్పడుతున్న కరుడుగట్టిన భూకబ్జాదారుల మాటలు వినని అన్ని శాఖలలోని అధికారులు ఉన్నపాటుగా ఆయా పదవులలో స్థాన చలనం పొందుతున్నారని వాళ్ల బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక లోలోపల మదన పడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజకీయ నాయకులు పెట్టే మానసిక వేదనలు తట్టుకోలేక నిజాయితీ గలిగిన ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు తీవ్రమైన మధనపడుతున్నారని వాళ్ళ హోదాకు తగిన న్యాయం చేయలేకపోతున్నామనే బాధా చాలామంది ఉన్నత అధికారుల్లో ఉంటున్నట్లుగా ప్రతి జిల్లాలోని రాజకీయ పరిణామాలను అధికారులు ఎదుర్కొంటున్న రాజకీయ ఒత్తిళ్ళను ప్రజలు గమనిస్తూ నాయకులకు ప్రభుత్వాలకు వ్యతిరేక ఉద్యమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఏదేమైనా ముక్కుపచ్చలారని పేద ప్రజలను ముప్పు తిప్పలు పెడుతూ మానసిక వేదనలకు గురిచేసే ప్రతి రాజకీయ నాయకుడు ప్రభుత్వ పక్షమా ప్రతిపక్షమా సంబంధం లేకుండా ఆత్మగౌరవాన్ని చంపుకొని బ్రతుకుతున్నారన్నది మాత్రం వాస్తవం అన్నారు.ఎక్కడైతే ప్రజల అభివృద్ధి మెరుగుపడుతుందో ఎక్కడైతే పేద ప్రజల ఆత్మగౌరవం బలపడుతుందో అలాంటి ప్రాంతంలో నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయి కలిగిన ముద్ర వేసుకుంటున్నారని అలాంటి నాయకులు గాని అలాంటి పని చేసే ప్రభుత్వం గానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు మెరుగ్గా కనిపించడం లేదనేది నిజంగా ప్రజలు, విశ్వసిస్తున్న మాటగా చెప్పగలమన్నారు.

## రాష్ట్ర స్థాయి యువ పార్లమెంట్‌లో సాంధ్య రెడ్డి ప్రతిభ

జాతీయ స్థాయికి అర్హత



**హన్మకొండ, 29 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్‌లోని డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి ఇన్‌స్టిట్యూట్ (మర్రీ చెన్నా రెడ్డి భవన్)లో 'మేరా యువ భారత్' ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యువ పార్లమెంట్ పోటీలు మార్చి 28, 29 తేదీల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి యువ ప్రతినిధులు పాల్గొని తమ వాదన, నాయకత్వ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలకు హనుమకొండ--వరంగల్ జిల్లాల నుంచి ఎంపికైన విద్యార్థులు కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా పాల్గొన్నారు. ముఖ్యంగా బయోటెక్నాలజీ విభాగానికి చెందిన విద్యార్థులు సమష్టిగా మంచి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాకు చెందిన కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థిని బారెడ్డి సాంధ్య రెడ్డి రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి 4వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో ఆమె త్వరలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి యువ పార్లమెంట్ పోటీలకు అర్హత సాధించారు. ఇప్పటికే ఇదే యూనిట్‌కు చెందిన శ్రిజా యాదవ్ గతంలో జాతీయ స్థాయికి ఎంపికై యూత్ ఐకాన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జాతీయ స్థాయికి ఎంపికైన రెండవ విద్యార్థిగా సాంధ్య రెడ్డి నిలవడం విశేషం. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాధిక తిప్పని సాంధ్య రెడ్డిని అభినందిస్తూ, ఆమె కృషి, నిబద్ధతను ప్రశంసించారు. అలాగే ఇతర విద్యార్థులు కూడా అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల ప్రతిభతో కాకతీయ విశ్వవిద్యాలయం, హనుమకొండ జిల్లా గౌరవం మరింత పెరిగిందని తెలిపారు.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి

గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

## రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

అంతర్జాతీయంగా ధరలు పెరుగుతున్నప్పటికీ, సామాన్యులపై భారం మోపవద్దనే ఉద్దేశంతో కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని, రాష్ట్రాలు కూడా తమ పరిధిలోని వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విదేశాల నుంచి ఇంధన సరఫరా సకాలంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఇంధన నిల్వలపై వస్తున్న వదంతులను ఆయన ఖండించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారంటూ సాగుతున్న ప్రచారాన్ని కూడా ఆయన తోసిపుచ్చారు.ఇంధన కొరత భయంతో పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధించే ప్రసక్తే లేదని, కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దానిని నమ్మవద్దని కోరారు. గతంలో కొన్ని కంపెనీలకు సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తిన మాట వాస్తవమేనని, అయితే ప్రస్తుతం ఆ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని వెల్లడించారు. ఇంధన సరఫరా వ్యవస్థ పూర్తిగా గాడిన పడిందని, ప్రజలు అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని సూచించారు.



## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతంలో 15 శాతం కట్

తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుకు ఆమోదం

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది. అలాంటి వారి జీతంలో 15 శాతం వరకు కోత విధించేందుకు ఉద్దేశించిన కీలక బిల్లును ఆదివారం తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఈ చట్టం వర్తించనుంది. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, వయోవృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సభలో "తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు, 2026"ను ప్రవేశపెట్టగా, సభ్యులందరూ దీనికి మద్దతు తెలిపారు. ఈ కొత్త చట్టం ప్రకారం, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని తేలిన ఉద్యోగుల స్థూల జీతం (గ్రాస్ శాలరీ) నుంచి 15 శాతం కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రులకు చెల్లిస్తారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కల్పించడంలో ఈ బిల్లు ఒక చరిత్రాత్మక ముందడుగు అని అభివర్ణించారు. సమాజంలో మానవ సంబంధాలు, బంధుత్వాలు బలహీనపడి, కేవలం సంపాదన, భౌతిక సుఖాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "కన్నవారు కన్నీరు పెట్టే పరిస్థితి రావడం సమాజానికి మంచిది కాదు. తల్లిదండ్రులను గౌరవించని వారిలో భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చాం" అని సీఎం స్పష్టం చేశారు. 2007లో కేంద్రం చట్టం తెచ్చినా ఆశించిన ఫలితాలు రాలేదని, అందుకే ఈ బిల్లును ఒక సామాజిక బాధ్యతగా తీసుకొచ్చామని తెలిపారు. "ఏ ఒక్క తల్లి లేదా తండ్రి తమ చివరి రోజుల్లో నిరాశ్రయులు కాకూడదన్నదే మా ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమాజంలో ఏ కుటుంబంలోనూ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోకూడదన్న బలమైన సంకల్పంతోనే ఈ రోజు శాసనసభలో ఒక కీలకమైన బిల్లును ప్రవేశపెట్టాం. వృద్ధాప్యంలో కన్నవారికి అండగా నిలవాలనే బాధ్యత, భావోద్వేగంతో ఆలోచించి "తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ, మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు - 2026"ను సభ ముందుకు తీసుకొచ్చాం. తల్లిదండ్రుల పట్ల భక్తి లేనివారిలో భయాన్ని కలిగించడమే ఈ చట్టం ఉద్దేశం. ఈ రోజుల్లో మనిషి బంధాలు, అనుబంధాలను మరిచిపోయి భౌతిక సుఖాల కోసం పాకులాడుతున్నాడు. చివరికి పేగుబంధాన్ని కూడా విస్మరిస్తున్నాడు. కన్నవారి కన్నీళ్లు ఈ సమాజానికి అస్సలు మంచిది కాదు. పిల్లలు, మహిళల రక్షణ కోసం మన దేశంలో ఎన్నో చట్టాలున్నాయి. కానీ వృద్ధుల సంరక్షణ విషయంలో ఉన్న చట్టాలు సరిపోవడం లేదు. బతికున్నప్పుడు గుక్కెడు మెతుకులు పెట్టని బిడ్డలు, వారు పోయాక ఆస్తుల కోసం కొట్లాడుకోవడం చూస్తుంటే చాలా బాధగా ఉంటుంది. పురాణాల్లో శ్రవణ కుమారుడు తల్లిదండ్రుల సేవకే జీవితాన్ని అంకితం చేశాడు. మనందరం ఆయన్ను ఆదర్శంగా తీసుకుంటే ఇలాంటి చట్టాల అవసరమే రాదు. కానీ నేటి పరిస్థితులు అలా లేవు. వేలకోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించిన రేమండ్స్ అధినేత విజయ్ పథ్ సింఘానియా తన ఆస్తినంతా కొడుక్కి రాసిచ్చి, చివరి రోజుల్లో సొంత ఇంటి నుంచి గెంటేయబడి అద్దె ఇంట్లో ఉండాల్సిన దుస్థితిని చూశాం. "పిల్లలకు సర్వస్వం ఇచ్చి నేను పెద్ద తప్పు చేశాను, నాకంటే దారుణమైన స్థితి ఏ తండ్రికీ రాకూడదు" అని ఆయన తన ఆత్మకథలో రాసుకున్న మాటలు మనసును కలిచివేస్తాయి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో ఒకరు కాకపోయినా మరొకరు పెద్దవాళ్లను చూసుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నాకు తెలిసిన ఒక ప్రజాప్రతినిధే తండ్రికి క్యాన్సర్ వస్తే చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం చేశాడు. ఇలాంటి వారిని సమాజం బహిష్కరించాలి. అందుకే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులే కాదు, ప్రజాప్రతినిధులమైన మనల్ని కూడా ఈ చట్టం పరిధిలోకి చేర్చాం. ఈ చట్టంతో అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని నేను చెప్పడం లేదు. కానీ, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు ఒక భరోసా, ధైర్యం ఇవ్వాలన్నదే మా ప్రయత్నం. ఇది ఒక సామాజిక బాధ్యత. అందుకే ఈ బిల్లుకు పార్టీలకు అతీతంగా అందరూ ఏకగ్రీవంగా మద్దతివ్వాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను... అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## వికారాబాద్ పెట్రోల్ దాడి - చికిత్స పొందుతూ సర్పంచ్ కుమారుడు మృతి

**వికారాబాద్, జై భీమ్ న్యూస్ :**

వికారాబాద్ జిల్లాలో ఆస్తి తగాదాల నేపథ్యంలో జరిగిన పెట్రోల్ దాడి ఘటన విషాదాంతమైంది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సర్పంచ్ కుమారుడు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఆయన పినతల్లి రూప్‌సింగ్ తండా సర్పంచ్ రమణిబాయ్ పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే.. పరిగి మండలం రూప్‌సింగ్ తండాకు చెందిన అమర్ సింగ్ అనే వ్యక్తి ఆస్తి వివాదాల నేపథ్యంలో తన తండ్రి, పిన తల్లి (సర్పంచ్ రమణిబాయ్) కుటుంబంపై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో వారిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. ఈ ఘటనలో రమణిబాయ్, ఆమె కుమారుడు వెంకటేశ్‌లు తీవ్రంగా గాయపడటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకటేశ్ మృతి చెందాడు. సర్పంచ్ రమణిబాయ్ పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీవిద్య "ఉసురు "ఊరికే" పోదు

**అధికారులది అంతా "ఇస్తా" రాజ్యం నడుస్తుంది**

**శ్రీవిద్య మరణాంతరం భయంకరమైన అబండాలు వేయిస్తున్నది ఎవరు**

**అధికారుల విచారణకు ముందు ప్రాథమిక చర్యలు ఎక్కడ**

**కమిటీ నివేదికను ఎందుకు గోప్యంగా దాస్తున్నారు**

**అధికారుల మౌనం వెనకాల ర్యాగింగ్ ను బలపరచాలని ఆలోచనలు ఉన్నాయి**

**బంగారు బిడ్డ ప్రాణం పోయాక అడ్డగోలు అబద్ధాలతో రాజకీయాలాడుతున్నారు**

**అధికారులే తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి**

**ఇట్టి దుర్మార్గమైన పనికి ర్యాగింగ్ కమిటీ బాధ్యత వహించాలి**

**అధికారుల తపనంత అసాంఘిక శక్తుల్ని కాపాడడం కోసమేనా**

**"వా"యువేగంగా దుష్ప్రచారాలు చేయిస్తున్నారు**

**చర్యల విషయంలో మాట తప్పిన రిజిస్ట్రార్**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ భౌతిక దాడికి గురై కేయూ అధికారుల ప్రోత్బలంతో దొంగతనం అనే నింద మోపబడి అవమానాన్ని తట్టుకోలేక దాడి దెబ్బలు తట్టుకోలేక దొంగతనం అనే నింద భరించలేక బలవన్మరణానికి పాల్పడి ఆత్మహత్య చేసుకున్న కాకతీయ విశ్వవిద్యాల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విద్యార్థిని శ్రీవిద్య మరణించి రోజులు గడుస్తున్న కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులలో శ్రీవిద్యకు గాని శ్రీవిద్య కుటుంబానికి గాని న్యాయం చేయాలనే ఆలోచన ఏమాత్రం కలగడం లేదని విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆగ్రహంతో ఉన్నట్లు తెలుపుతున్నారు.అధికారుల కుటుంబాలలో ఏ ఒక్క ఆడపిల్లకైనా ఇలాంటి అన్యాయం జరిగితే ఇలాగే ప్రవర్తించే వాళ్లేనా అంటూ సూటిగా నిలదీస్తున్నారు.కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం జరిగిన సంఘటనపై ప్రాథమిక చర్యలు తీసుకోకపోగా ఉన్నత స్థాయి పోలీస్ అధికారిచే విచారణ జరిపించాల్సింది పోయి తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తూ సంఘటనలో పాల్గొన్న అధికారులని కమిటి సభ్యులుగా బాధ్యులను చేసి శ్రీవిద్య కుటుంబానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని విశ్వవిద్యాలయంలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తున్నట్లుగా విద్యార్థులు అంటున్నారు.చనిపోయిన మొదటి రోజు విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన సందర్భంలో ఇద్దరు కేయూ పోలీస్ అధికారుల సమక్షంలో ర్యాగింగ్ దాడికి పాల్పడిన వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రాథమిక చర్యల్లో భాగంగా అడ్మిషన్స్ రద్దు పరుస్తున్నామంటూ హామీ ఇచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా కమిటీతో కాలయాపన చేస్తున్నారే తప్ప చర్యలు చేపట్ట లేకపోవడం కేసును తప్పుదారి పట్టిస్తున్నట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లుగా విద్యార్థి సంఘాలు నిలదీస్తున్నాయి.అదే క్రమంలో హాస్టల్స్ అధికారులతో పాటు విభాగాల అధికారులు శ్రీవిద్య కేసు పోలీస్ స్టేషన్ వరకు ఎందుకు వెళ్లిందో ఎక్కడ నోరు మెదుపలేకపోవడం భయంకరమైన అనుమానాలకు దారితీస్తుందని ఇదే కాకుండా సమస్యకు అనుబంధంగా ఉన్న అధికారులు ఇప్పటివరకు నోరు తెరవకపోవడం చూస్తుండగా కావాలనే ఇదంతా జరిపించి చివరకు ఏం లేదనే కోణంలో దర్యాప్తును మూసివేసే ప్రయత్నంలో అధికారులు ఉంటున్నట్లు విద్యార్థి సంఘాలన్నీ తీవ్రంగా మండిపడుతున్నాయి.అవన్నీ ఒకెత్తైతే శ్రీవిద్యపై లేని అబండాలు వేయిస్తూ సమస్యను తప్పుతో పట్టించే ప్రయత్నంలో ఒకరిద్దరి అధికారులు తీవ్రమైన ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని విద్యార్థి సంఘాలు తీవ్రంగా హెచ్చరిస్తున్నాయి.కాకతీయ విశ్వవిద్యాలయం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.మనోహర్ ఆధ్వర్యంలో కమిటీ విచారణ సాగుతుండగా అదే సమయంలో కొంతమంది వ్యక్తులు శ్రీవిద్య పై దుష్ప్రచారాలు చేయించడం మరణించిన విద్యార్థినిపై ఇంకా కక్షపూరితమైన వ్యవహారాన్ని కనపరుస్తున్నారని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు.ఒకవైపు కమిటీ నివేదికను షీల్డ్ కవర్లో భద్రంగా దాచిపెట్టి ప్రభుత్వానికి తెలియజేయకుండా పోలీసు ఉన్నతదికారులకు తెలియజేయకుండా పత్రిక సమావేశం నిర్వహించకుండా చాలా భద్రంగా చాలా గోప్యంగా చాలా రహస్యంగా దాచిపెడుతూ అధికారులకు ఫ్రీ సమయం దొరికినప్పుడు విచారణ చేద్దాములే అనే కోణంలో కాలయాపన చేస్తుండడం ఎంతటి దుర్మార్గమో అధికార యంత్రాంగం పన్నుతున్న కుట్రలను విశ్వవిద్యాలయం మేధావులు తీక్షనంగా పసిగడుతున్నారన్న సంగతిని మరిచిపోవద్దని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు.బంగారం లాంటి విద్యార్థిని శ్రీవిద్యను బలి కొనడమే కాకుండా కావాల్సిన నిందలు వేస్తూ పబ్బండుపుతున్న అధికారులరా తస్మాత్ జాగ్రత్త ఇకనైనా మీ అడ్డగోలు దుష్ప్రచారాలను మానుకోవాలని విద్యార్థి సంఘాలు ఘాఢంగా హెచ్చరిస్తున్నాయి అధికారుల తీరు గమనిస్తుంటే దాడి జరిగిన విషయాన్ని మూసివేసి మరో 10 మంది ఆడబిడ్డలపై ర్యాగింగ్ భూతాలను ఉసిగొలుపుతూ వాళ్ల ప్రాణాలను కూడా తోడేయాలనే పగటివేషగాళ్ల ఆలోచనలను కలిగి ఉన్నట్లుగా ప్రవర్తిస్తున్నట్లు విద్యార్థులు అధికారుల ఆలోచనలను హీనాతిహీనంగా చూస్తున్నారు.శ్రీవిద్య మరణానికి కారకైనా ఏ ఒక్కని వదిలిపెట్టేది లేదంటూ కుటుంబ సభ్యులైన తల్లిదండ్రులు వాళ్లకు జరిగిన అన్యాయం పట్ల ఎంతో బాధతో ఎంతో వేదనతో తన కూతురు మరణానికి కారకులైన వాళ్లపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారో అంటూ ఆలోచనలో పడి బహువేదనతో కూడిన మనస్థాపానికి లోనవుతుండగా విశ్వవిద్యాలయ అధికారులు మాత్రం వారి మనోభావాలతో సంబంధం లేకుండా వారి మానసిక వేదనలకు సంబంధం లేకుండా కూతురు పోగొట్టుకొని రోదనపడుతున్న కుటుంబాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా వాళ్లకు ఇస్తా" రీజ్యమైన కమిటీ వేసుకుని విశ్వవిద్యాలయాన్ని అసాంఘిక శక్తులకు తాకట్టు పెట్టే విధంగా కుటుంబ సభ్యుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని కాకతీయ విశ్వవిద్యాలయం సభ్య సమాజం తట్టుకోలేకపోతుందని మేధావులు తెలుపుతున్నారు.ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించిన శ్రీవిద్య మరణంపై మరణానికి పరోక్ష కారకులని భావిస్తున్న అధికారులు వాళ్ల డ్రైవర్ల చేత దుర్మార్గమైన అసత్యపు ప్రచారాలను విశ్వవిద్యాలయమంతటా పాకే విధంగా ప్రచారాలు చేయించడం ఎంతటి మొద్దుబారిన తనమో విశ్వవిద్యాలయంలోని అన్ని వర్గాలు పసిగట్టాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.జరిగిన సంఘటనపై ఆధారాలు వెలికి తీసి కఠినంగా శిక్షించాల్సింది పోయి మరణించిన విద్యార్థినిపైనే అబండాలు వేయించే నీచమైన బతుకు బతుకుతున్న ఒకరిద్దరు అధికారులరా మీ నిజమైన బండారం బయటపడ్డ రోజు భగవంతుడు కూడా మిమ్మల్ని కాపాడలేరనేది గుర్తిస్తూ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మెదులుకోవాల్సిందిగా విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.మీ బలుపెక్కిన మాటలతో తీవ్రమైన పదజాలను ఉచ్చరిస్తూ ముక్కుపచ్చలారని బంగారు బిడ్డపై చనిపోయిందని కూడా చూడకుండా దుష్ప్రచారం చేయిస్తున్నారు ఇకనైనా మేల్కొండంటూ తెలుపుతూనే కేయూ అధికారుల తీరు గమనిస్తుండగా వాళ్లకు మాకు తోచింది మేం చేస్తాం మాకు అధికారం ఉంది మా "ఇస్తా" రాజ్యాంగ ప్రవర్తిస్తామంటే విద్యార్థి సమాజం ఊరుకోదంటూ హెచ్చరిస్తున్నారు.అధికారులు విచారణలో భాగంగా కఠినమైన చర్యలు తీసుకోకుండా ఇలాగే కాలయాపన చేస్తే గనుక పోలీస్ అధికారుల సాక్షిగా ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి వస్తుందని దానికి ప్రధాన కారణం హాస్టల్స్ రూమ్ లో జరిగిన సంఘటనను తప్పుగా ప్రచారం చేస్తున్న అధికారులతో పాటు కమిటీ వేసి షీల్డ్ కవర్లో నివేదిక పెట్టుకొని కాలయాపన చేస్తూ చర్యలు తీసుకోకుండా సమాజాన్ని శ్రీవిద్య కుటుంబాన్ని తప్పుతో పట్టిస్తున్న అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.జరిగిన సంఘటనంతా దాడిలో పాల్గొన్న అధికారులే కమిటీలో ఉన్నారని అలాంటి అధికారులకు సహకరిస్తున్న ఆంటీ రాగింగ్ కమిటీ టీం లోని సభ్యులు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ శ్రీవిద్య మరణంతో రాజకీయాలాడుతున్నారని కేసు విచారణలోని కాలయాపన స్పష్టంగా తెలియజేస్తుంది.

**శ్రీవిద్య మరణంపై కన్నీటి బాధతో**

**జై భీమ్ ప్రతినిధి హన్మకొండ శ్రీకాంత్ ప్రత్యేక కథనం.**

# బిఆర్ఎస్‌పై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తీవ్ర విమర్శలు

**పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**హన్మకొండ, 29 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దళితుల పట్ల ఆ పార్టీ చిన్న చూపు చూపుతోందని ఆరోపిస్తూ, స్పీకర్ స్థానంలో దళితుడు ఉన్నందునే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. తాము నూతనంగా అసెంబ్లీకి ఎన్నికైన తర్వాత కేసీఆర్ సభకు హాజరవుతారని, ఆయన మాట్లాడే విధానాన్ని గమనిస్తామని అనుకున్నామని నాగరాజు తెలిపారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీని నడిపిస్తున్నాడా లేక పార్టీ అతడిని నడిపిస్తుందా అన్న సందేహం కలుగుతోందని వ్యాఖ్యానించారు. ఆయన ప్రవర్తన, శరీర భాష, వైఖరి ఒక శాసనసభ్యుడికి తగినట్లుగా లేకుండా, రౌడీలా కనిపిస్తున్నదని విమర్శించారు. గతంలో స్పీకర్‌పై పేపర్లు విసిరిన ఘటనను ప్రస్తావిస్తూ, పాఠశాల పిల్లాడిలా ప్రవర్తించడం సరైంది కాదన్నారు. సీనియర్ నాయకుడు కడియం శ్రీహరి పట్ల అనుచితంగా ప్రవర్తించడం చాలా సిగ్గుచేటని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో కడియం శ్రీహరికి పార్టీలకు అతీతంగా గౌరవం ఉందని, అలాంటి నాయకుడిని అవమానించడం అనేది తీవ్రంగా ఖండించదగ్గ విషయమని అన్నారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థన మేరకు సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తామని చెప్పినప్పటికీ, అనవసరంగా రాద్ధాంతం చేయడం సరికాదని సూచించారు. యువతకు ఆదర్శంగా ఉండాల్సిన నాయకులు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, ఫామ్ హౌస్‌లు, పబ్బులు, మత్తు పదార్థాల వైపు మొగ్గు చూపుతున్నారని నాగరాజు విమర్శించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం స్పోర్ట్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పటికీ బిఆర్ఎస్ నాయకులు వాటిలో పాల్గొనడం లేదన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో దళితులు అధికంగా ఉన్నారని, ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమస్యలను సమన్వయంతో పరిష్కరిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. దళితుల పట్ల బిఆర్ఎస్ వైఖరి ఎందుకు ఇలానే ఉందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. చివరిగా, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.




# అగ్నివీర్ రిక్రూట్మెంట్ 2027కు నోటిఫికేషన్ విడుదల

**యువతకు ఎస్పీ పిలుపు**

**భూపాలపల్లి, 29 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

దేశ రక్షణలో భాగస్వాములు కావాలనుకునే యువతకు భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల ద్వారా మంచి అవకాశం లభించిందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ తెలిపారు. 2027 సంవత్సరానికి సంబంధించిన అగ్నివీర్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ విడుదలైందని ఆయన వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ ఞఞఞ.యశీఱఅఱఅఱఅఎఱఖుఖుతీఎఎ.అఱఎ.ఱఅ ద్వారా ఫిబ్రవరి 2026 నుంచి ఏప్రిల్ 1, 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకునే ముందు అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌ను పూర్తిగా చదవాలని, అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, వైద్య పరీక్షలు వంటి దశలు ఉంటాయని ఎస్పీ తెలిపారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిత్యం వ్యాయామం, పరుగు చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ నియామకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణతతో పాటు 5 ప్రధాన విషయాల్లో కనీసం 45 శాతం మార్కులు, ప్రతి విషయానికి కనీసం 33 శాతం మార్కులు సాధించి ఉండాలి. వయస్సు 17½ నుంచి 22 సంవత్సరాల మధ్య ఉండాలి. అలాగే ఎత్తు, ఛాతి కొలతలు ప్రాంతానుసారం నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఉండాలని తెలిపారు. దరఖాస్తు విధానం, పరీక్షల తేదీలు, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు.



## ఆదివాసీ హక్కులకోసం పోరాడుతున్న గొప్ప వీరయ్య పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని

**ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర డిమాండ్.**

**మంగపేట మార్చి 29: జైభీమ్ న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు విలేకర్లతో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు నల్లేబోయిన లక్ష్మణ్ దొర మాట్లాడుతు 5వ షెడ్యూల్ ప్రాంతమైన మంగపేట మండలంలో ఆదివాసీ హక్కులకోసం, ఏజెన్సీ చట్టాల అమలుకోసం కృషి చేస్తున్న మన్యసీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య పై కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు తమ వ్యక్తి గత లబ్ధికోసం అసత్యపు ఆరోపణలు చేయడం సరైంది కాదు.ఆదివాసీ చట్టాలను కాపాడాల్సిన ఆదివాసీ నాయకులు కొందరు వలస గిరినేతరులకు వంతపడుతున్నారు. కుమ్రం భీమ్, బిర్సా ముండా సమ్మక్క సారక్క ల లాంటి ఆదివాసీ అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న హక్కులు, చట్టాలను తమ స్వార్థం కోసం తుంగలో తొక్కాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరిస్తున్నాము.రాష్ట్రం, దేశంలో ఎక్కడ లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కులసంఘాల పేరుతో గిరిజన చట్టాలకు అడ్డుపడటం శోచనీయం. మంగపేట మండలంలో ప్రభుత్వ స్థలాలు ఎవరి అక్రమణలో ఉన్నాయో సర్వే చేయించి, వాటిని ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి. 1/70 పేసా ్రాజుూాచట్టం అమలులో ఉండగా గిరిజన, గిరిజనేతరుల మధ్య భూ క్రయ, విక్రయాలకు ఆస్కారమెక్కడిది? చట్టం అమలు చేయమంటే గొప్ప వీరయ్యను నిందిస్తే ఎలా? అంబేద్కర్ విగ్రహాలు నిలిపి, వారు రాసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న వారిని ఏమనాలి? నిజమైన అంబేద్కర్ వాదులైతే రాజ్యాంగం పట్ల విధేయత, గౌరవంతో ఉండాలి, కానీ అందుకు విరుద్ధంగా రాజ్యాంగం ప్రసాదించిన ఆదివాసీ చట్టాలను అడ్డుకోవడం దురదృష్టకరం. ఆదివాసీ చట్టాల అమలు కోసం పోరాడే ఏ ఆదివాసీ నాయకుని జోలికొచ్చినా ఊరుకోబోమని,తెలియజేస్తున్నాము. 5త్ షెడ్యూల్డ్ లలో గిరిజననేతరులు ఎవరు ఎవరు ఉండకూడదు కదా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం చూడండి. గొప్ప వీరయ్య ప్రాంతానికి వలస వదులు వచ్చారా?లేక వలస వాదుల ప్రాంతానికి గొప్ప వీరయ్య వచ్చారా? తెలుసు కోవాలి. గొప్ప వీరయ్య గొడవలు పెడుతున్నారు అంటున్నారు కానీ తన జాతి కోసం ఆదివాసీ సమాజం కోసం హక్కుల కోసం పోరాడుతున్నాడు. అలాంటి నాయకుని పై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనేది లేదు అని హెచ్చరిస్తున్నాము.

## విద్యార్థి దశ నుండే సేవా భావం పెంపొందాలి: డా. ఇనుగాల రాధిక




**వరంగల్, 29 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

విద్యార్థి దశ నుండే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇనుగాల రాధిక పేర్కొన్నారు. న్యూ శాయంపేట పరిధిలోని జిపిఎస్ పోచంపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆరవ రోజు కార్యక్రమాలు ఆమె ఆధ్వర్యంలో కొనసాగాయి. ఈ సందర్భంగా సుమారు 50 మంది విద్యార్థినులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు, ప్రాథమిక సౌకర్యాలపై సర్వే నిర్వహించారు. ముఖ్యంగా మురికివాడల్లో నివసిస్తున్న ప్రజలను కలిసి వారి జీవన పరిస్థితులు, అవసరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా, పిల్లలకు విద్య ప్రాముఖ్యతను వివరించి, పాఠశాలకు వెళ్లని పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించారు. అలాంటి పిల్లలకు తప్పనిసరిగా పాఠశాలల్లో ప్రవేశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థినులు మురికివాడల పిల్లలకు ప్రాథమిక పాఠాలు బోధిస్తూ, చదువుపై ఆసక్తి పెంపొందించే ప్రయత్నం చేశారు. ఈ సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవా భావం పెరుగుతుందని డాక్టర్ రాధిక అన్నారు. విద్యార్థినుల కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్ణిమ, సౌమ్య, పూజ, శ్వేత, శ్రీవిద్య, సోని తదితర విద్యార్థినులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో ఎఫ్ఎల్ఎస్-2026 పరీక్షలు

**ప్రాథమిక విద్యా నాణ్యత పెంపుపై దృష్టి**

**వరంగల్, 29 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని అంచనా వేసి విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఎఫ్ఎల్ఎస్ --2026 (ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ) కార్యక్రమాన్ని ఎన్.సి.ఈ.ఆర్.టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల భాషా, గణిత నైపుణ్యాలపై సమగ్ర సమాచారం సేకరించడం లక్ష్యంగా అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని నాలుగు పాఠశాలలను ఎంపిక చేశారు. ఖిలా వరంగల్ మండలంలోని బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్, జీపీఎస్ ఈస్ట్ ఫోర్ట్ స్కూల్, వరంగల్ మండలంలోని ఇస్లామియా పబ్లిక్ స్కూల్, నల్లబెల్లి మండలంలోని యూపీఎస్ బొల్లోనిపల్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 3వ తరగతి చదువుతున్న విద్యార్థులకు భాష మరియు గణితం అంశాల్లో ప్రత్యేక పరీక్షలు నిర్వహించనున్నారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు ట్యాబ్‌ల సహాయంతో విద్యార్థుల సమాధానాలను నేరుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా పరీక్షల పారదర్శకత, ఖచ్చితత్వం, వేగవంతమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. మార్చి 30, 31 తేదీలలో ఈ పరీక్షలు నిర్వహించనుండగా, ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందించాలని కోరారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛగా పరీక్షలకు హాజరై తమ సామర్థ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. ఈ పరీక్షలు కేవలం అభ్యాస స్థాయిని అంచనా వేయడానికే ఉద్దేశించినవని, ఫలితాలు విద్యార్థుల విద్యా రికార్డులపై ప్రభావం చూపవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతమైతే జిల్లాలో ప్రాథమిక విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

## వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఘనంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహణ

వరంగల్, 29 మార్చి 2026(జై భీమ్ న్యూస్)





వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్లాటినం జూబ్లీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన పూర్వ విద్యార్థులు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని, ప్రాక్టికల్ నాలెడ్జ్ ఎక్కువగా ఉండడం వల్ల వారికి ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయని పేర్కొన్నారు. తన కుటుంబానికి కూడా పాలిటెక్నిక్ విద్యతో అనుబంధం ఉందని, ఆ ప్రేరణతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రూ.28 కోట్లతో నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన భవన ప్రారంభోత్సవానికి పూర్వ విద్యార్థులందరూ మళ్లీ రావాలని కోరారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, నైపుణ్యమే విజయానికి మూలమని, డిప్లమా, ఇంజినీరింగ్ మధ్య తేడా లేదని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతలను, ముఖ్యంగా ఏఐ వంటి రంగాలను నేర్చుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ సమ్మేళనం ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ నేడు సాంకేతిక విద్యలో విశిష్ట గుర్తింపు పొందింది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులుగా ఎదిగి దేశవ్యాప్తంగా కీర్తి తెచ్చారు. బీహెచ్ఈఎల్, ఎచ్ఏఎల్, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్, ఎచ్సీఎల్, డీఆర్‌డీవో, ఇస్రో వంటి ప్రముఖ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కళాశాల ప్రారంభ దశలో అజంజాహి మిల్లు ప్రాంగణంలోని ఒక షెడ్డులో 120 మంది విద్యార్థులతో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులతో ప్రారంభమై, 1955 జూలై 10న 16 ఎకరాల విస్తీర్ణంలో నూతన క్యాంపస్‌కు శంకుస్థాపన జరిగింది. ప్రస్తుతం 1620 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 150 మంది అధ్యాపకులు, సిబ్బంది సేవలందిస్తున్నారు. 1995-96లో ఈసీఈ, కంప్యూటర్ కోర్సులు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో 20 నుంచి 80 సంవత్సరాల వయస్సు గల పూర్వ విద్యార్థులు పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఎన్నేళ్ల తర్వాత స్నేహితులను కలవడం మరపురాని అనుభూతిగా భావిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో మళ్లీ కూర్చొని ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమం కన్నులపండువగా సాగింది. కార్యక్రమ విజయానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్, సంగీత కళాశాల బృందం, పూర్వ విద్యార్థులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా, బి ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర 7త్ టూ బి ఈ డి, బీటెక్ వరకు పాఠ్య పుస్తకాలలో ముద్రించాలి

గుగ్గిళ్ల సురేష్ మంగపేట ప్రజా నాయకుడు

మంగపేట మార్చి :29 జైభీమ్ న్యూస్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర విద్యార్థులకు తెలియచేయాలి భారత రాజ్యాంగం వలెనే మన భారతదేశంలో ఉండబడిన వంటి దేశ ప్రజలు ఇంత వరకు జీవిస్తున్నాము బ్రతుకుతున్నాము. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వలు శ్రేద్దా తీసుకొని విద్యార్థిని విద్యార్థులకు అర్థమైఐ విదంగా 7 త్ నుండి బి ఈ డి, బి టేక్ వరకు పాఠ్య పుస్తలలో ముద్రించాలి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పూర్తి పేరు బీంరావ్ రాంజీ అంబేద్కర్. కొందరు బాబా సాహెబ్ అంబేద్కర్ అని పిలుస్తారు అంబేద్కర్ భారతదేశనికి చెందిన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కార్త. అంబేద్కర్ భారతదేశనికి స్వతంత్రం తరువాత నియమించబడ్డ మొదటి న్యాయశాఖ మంత్రి రాజ్యాంగ శిల్పి. అంబేద్కర్ అంటరానితనం కుల నిర్మూలనకు వ్యతిరేకంగా పోరాడారు అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 వ సంవత్సరంలో మధ్యప్రదేశ్ లోని వీనూఔ జిల్లాలోని మిలిటరీ కాంటోన్మెంట్ లో పుట్టారు, ప్రస్తుతం వీనూఔ ను డాక్టర్ అంబేద్కర్ నగర్ అని పిలుస్తారు అంబేద్కర్ సుబేదారి రాంజీ మాలోజీ సక్పల్ బీమాబాయ్ సక్పల్ దంపతులకు పుట్టిన 14వ చివరి సంతానం వీరి కుటుంబం మహారాష్ట్రానికి చెందినది (అంబేద్కర్ మహార్ అనే కులానికి చెందినవారు ఆ రోజులలో) అంబేద్కర్ స్కూల్ లో చదువుతున్న సమయంలో అంబేద్కర్ కి స్కూల్ ప్యూన్ నీళ్లు పొసేవడు స్కూల్ ప్యూన్ స్కూల్ లో లేని సమయంలో అంబేద్కర్ కి నీళ్లు లభించేవి కావు. స్కూల్ లలో కూర్చోవడానికి కూడా ఇంటీ దగ్గర నుంచే గొనె సంచి తీసుకొని వెళ్లేవారు

### చదువు

1894వ సంవత్సరంలో రాంజీ సక్పల్ రిటైర్ అయిన తరువాత అంబేద్కర్ సతరాలో నివసించ్చసాగరు. అంబేద్కర్ యొక్క తోబుట్టువులలో అంబేద్కర్ మాత్రమే పాస్ అయ్యి హై స్కూల్ లో చేరారు. హై స్కూల్ లో చేర్పించేటపుడు తండ్రి ఇంటిపేరును సక్పల్ కు బదులుగా వారి ఊరు అంబదావే పేరు మీదుగా అంబదావేకర్ అని పెట్టారు హై స్కూల్ లో చదుతున్న సమయంలో కృష్ణజీ కేశవ్ అంబేద్కర్ అనే టీచర్ అంబదావేకర్ ను అంబేద్కర్ గా మార్చారు అప్పటినుంచి అంబేద్కర్ ఇంట్టిపేరుగా మారింది. 1897వ సంవత్సరంలో అంబేద్కర్ కుటుంబం ముంబై లో నివసించటం మొదలు పెట్టారు అక్కడ ఎల్ఫిన్ స్టోన్ హై సూల్ లో అంబేద్కర్ గా చేరారు. అంటరాని కులం నుంచి కేవలం అంబేద్కర్ మాత్రమే చేరారు, 1907వ సంవత్సరంలో మెట్రిక్యూలేషన్ ను పూర్తి చేసుకొని ఎల్ఫిన్ స్టోన్ కాలేజీ లో చేరారు 1912వ సంవత్సరంలో బాంబె యూనివర్సిటీ నుంచి పొలిటికల్ సైన్స్ ఏకనామిక్స్ లో డిగ్రీను పూర్తి చేశారు, 1913వ సంవత్సరంలో అంబేద్కర్ కు న్యూయార్క్ లోని కొలంబియా యూనివర్సిటీ లో పొస్ గాడ్యూయేషన్ చదువుకోవడానికి బరోడా స్టేట్ స్కాలర్ షిప్ లభించింది. 1916వ సంవత్సరంలో లండన్ స్కూల్ ఆప్ ఎకనామిక్స్ లో మాస్టరు డిగ్రీ చేయడానికి వెళ్లారు 1921వ సంవత్సరంలో తన మాస్టర్ డిగ్రీను పూర్తి చేశారు,

### అంటరానితనంపై పోరాటం

చదువు పూర్తి చేసుకున్న తరవాత ట్యూషన్ మాస్టర్ గా అకౌంటేట్ గా వ్యాపార సలహాదారుడిగా (ఇన్వెస్ట్మెంట్ కన్సులటింగ్ బిజినెస్) చేశారు, కానీ ఇవన్నీ విఫలం చెందాయి. అంబేద్కర్ అంటరానివాడనితెలుసుకున్న వెంటనే దూరంగా ఉంచేవారు. 1918వా సంవత్సరంలో ముంబై లోని సిడెన్ హమ్, కాలేజీలో పొలిటికల్ ఏకానమి ప్రొపెసర్ గా చేరారు, అక్కడ పని చేస్తున్న సమయంలో తోటి ప్రొపెసార్లు అంబేద్కర్ నీళ్ల జగ్ ను ఉపయోగించడం పై అభ్యశీతరం వ్యక్తం చేశారు బాంబె హై కోర్ట్ లో లా ప్రాక్టీస్ చేస్తున్నపుడు అంటరాని వాళ్లకోసం చదువు అందాలన్నీ సామాజిక ఆర్థిక ఎదుగుదల కోసం కృషి చేశారు, దళితుల హక్కుల కోసం మూక్ నాయక్ బహిస్కృత్ భారత్ సమానత్వ జంట అనే పత్రికలను ప్రారంభించారు. 1925 వా సంవత్సరంలో సైమన్ కమిషన్ లో భవిష్యత్తు భారత రాజ్యాంగం లో మార్పులకోసం సలహాలు ఇచ్చారు. 1927వ సంవత్సరంలో అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు పాదయాత్రలు చేశారు ప్రజలందరికి నీళ్ల సౌకర్యం మందిరాలలో ప్రవేశం కోసం పోరాడారు రాయగాడ్ జిల్లాలోని మహర్ నగరంలో అంటరాని వారికి వాటర్ ట్యాశీక్ మంచి నీళ్లు తీసుకొని సదుపాయం కలిగించాలని సత్యాగ్రహం చేశారు 1927వ సంవత్సరంలో జరిగిన సమావేశం లో అంబేద్కర్ మనుస్మృతి లో కుల వివక్షత అంటరానితనం గురించి ఉందని చెప్పి సంప్రదాయబంద్ధంగా మనుస్మృతి కాపిలను కాల్చారు 25.డిసెంబర్ 1927 లో వేల మంది అంబేద్కర్ అనుచరులు మనుస్మృతి కాపిలను కాల్చారు అంబేద్కర్ అనుచరులు డిసెంబర్ 25 ను మనుస్మృతి దావాన్ దినోత్సవంగా జరుపుకుంటారు 1930 లో 15000 వేల మందితో కాలారం దేవాలయం వద్ద సమావేశం అయ్యారు



1932 వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం తక్కువ కులాల వారి కోసం విడిగా ఎలక్టరెటను ఏర్పాటు చేయాలనీ నిర్ణయించింది. (1936వ సంవత్సరం లో ఇండపెండెంట్ లబోరు పార్టీ ను స్థాపించారు ముస్లింల కోసం పాకిస్థాన్ దేశంను సమర్ధించారు )భారతదేశనికి స్వాతంత్రం వచ్చిన తరువాత ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ అంబేద్కర్ ను భారత రాజ్యాంగం నిర్మాణం కోసం ఆహ్వానించారు. ఐ రాజ్యాంగం లో అంటరాని తనంను రద్దు చేయటం అన్ని రకాల వివక్షతలను చట్ట విరుద్ధం చేశారు

### (వ్యక్తిగత జీవితం)

1906వ సంవత్సరం లో 9సంవత్సరాల రామాబాయి అనే అమ్మాయిను పెళ్లి చేసుకున్నారు 1935 వ సంవత్సరం లో అమాబాయి అనారోగ్యం కారణంగా చనిపోయింది భారత రాజ్యాంగ నిర్మాణం తరువాత అంబేద్కర్ తీవ్ర అనారోగ్యానికి గురయారు చికిత్స కోసం ముంబై వెళ్ళినపుడు శారదా కబీర్ ను కలిశారు 15 ఏప్రిల్ 1948 వ సంవత్సరంలో అంబేద్కర్ శారదా కబీర్ ను పెళ్లి చేసుకున్నారు తన చివరి రోజులలో అంబేద్కర్ బౌద్ధమతన్ని స్వీకరించారు

### (మరణం)

1948వ సంవత్సరం నుంచి దయాబేటిక్ రోగం నుంచి బాధపడుతున్న అంబేద్కర్ మంచముపైనే ఉండేవారు 6 డిసెంబర్ 1956 వ సంవత్సరంలో నిద్రలోనే అంబేద్కర్ తన తుది శ్వాసను విడిచారు.

### జై బీమ్ జై జై అంబేద్కర్

ఇది అంత నా కృషి కాదు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్న దయవల్లనే బుక్స్ చదివి నేర్చుకున్న (గుగ్గిళ్ల సురేష్ మాదిగ ములుగు జిల్లా మంగపేట మండలం పొదుమూరు రెవిన్యూ గ్రామం)

## మత స్వేచ్ఛ రాజ్యాంగం హక్కు - దళిత క్రైస్తవుల సామాజిక న్యాయం

(హనుమకొండ జై భీమ్ న్యూస్)



మార్చి 24 తేదీన సుప్రీంకోర్టు దళితులు క్రైస్తవంలోకి మారుతే ఎస్సీ హోదా రద్దు అవుతుందనే అంశం మీద చాలా చర్చ జరుగుతుంది ఇది ఇప్పటి అంశం కాదు దళితుల పట్ల కుట్రపూరితమైన 1950 ఆగస్టు 10న ఎస్సీ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ( రాష్ట్రపతి ఉత్తర్వులు) తీసుకొచ్చరూ అప్పటి నుండి ఎస్సీ హోదాను దళితులు కోల్పోయారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలు చేసినారు భారతదేశ ప్రజలందరికీ ఆర్టికల్ 25 మతస్వేచ్ఛ హక్కును భారత రాజ్యాంగం కల్పించింది. ఇటీవల షెడ్యూల్ కులాల ఎస్సీకి చెందిన వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారితే అతడి ఎస్సీ హోదా తక్షణమే పూర్తి రద్దవుతుందని భారత సుప్రీం కోర్టు స్పష్టం చేసింది .భారత రాజ్యాంగం కులాల పరంగా రిజర్వేషన్ ,కులాల పరంగా హోదాను కల్పించింది మతాల పరంగా రిజర్వేషన్ ఇవ్వలేదు కానీ హిందూయేతర మతంలోకి దళితులు (ఎస్సీ లు) వెళితే ఎస్సీ హోదా పోవడం ఏంటి (ఓసి లు) ఆధిపత్య కులాలలో ఉన్న వాళ్లు మతం మారితే వారి యొక్క హోదా ఎందుకు పోదు ఇది భారత రాజ్యాంగ విరుద్ధం కాదా (ఆర్టికల్ 15) ఏ పౌరునికి మతం, జాతి,కులం, లింగం, జన్మస్థలం ఆధారంగా రాష్ట్రం వివక్ష చేయకూడదనీ ఆర్టికల్ చెబితే దీనికి విరుద్ధంగా ఈ ఉత్తర్వులు దళితుల ( ఎస్సీల) పైన రుద్దడం ఎంతవరకు సమంజసం ఓసి, బీసీ, ఎస్టీ లకు లేనిది ఎస్సీ లకు రాష్ట్రపతి ఉత్తర్వులు ఎందుకు ఇస్తారు ఇది అధిపత్యా కులంవారి కుట్రలు కాదా ఒకవేళ భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ హక్కును ఎందుకు పెట్టారు ఇప్పటికైనా తొలగించండి కులాలను తొలిగిస్తే మతమార్పిడి జరగదు కదా పార్లమెంటులో ఆర్టికల్ 25 మత స్వేచ్ఛ హక్కును , భారత దేశంలో కులాలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు పరుస్తాయా ? భారతీయ సమాజంలో దళితులు శతాబ్దాలుగా అంటరానితనం, వివక్షకు గురయ్యారు. భారత దేశంలో పూర్వంలోకి వెళితే దళితులు, మాదిగలు ఉరి బయట ఉంచేవారు శవాలను పూడ్చేవారు,మృతకలేబరలను ఈడ్చేవారు ముట్టుకుంటే వారినీడ తగిలినా మైల అవుతుంది , పగలు గ్రామాలలో తిరుగకూడదు జంతువులను అక్కున చేర్చు కొనేవారు కానీ దళితులను మాత్రం అక్కున చేర్చుకునేవారు కాదు దళితులు చదువు కొకూడదు ఇతరులు చదువుకున్న వినకూడదు, వేదాలు చదివిన చెవులో సీసం పోసేవారు శంబుకుడు వేదాలు చదివినందుకు తలనారికేసారు ఈ చరిత్ర మనకందరికీ తెలుసు ఒకనాటి చరిత్ర కాదు వేలాది సంవత్సరంలో కోట్లాది మనుషులను నాగరికతను దూరంగా ఉంచారు వారి బతుకులు కేవలం బానిస బతుకులే కాదు అర్థ జంతువు - అర్థ మానవ బ్రతుకులు చేశారు ఆ బ్రతుకు నుంచి బయటకు పడడం ఏలాంటి అవకాశాలు లేవు అవకాశాలు ఎవరైనా వెతికితే వారికి రాజదండన మరణశిక్షను విధించేవారు వీరిని బానిసలుగా చూసేవారు దళితులు నేరం చేస్తే వారికి ఉరిశిక్ష మరణ దండన దుర్మార్గమని శిక్షలు వేశారు ఆధిపత్య కులం వారు నేరం చేస్తే వారికి శిక్షలు ఉండవు. మొగులులు ,హైందవ రాజ్యం, బ్రిటీష్ ప్రభుత్వ కాలంలోనే జరిగినది బ్రిటిష్ ప్రభుత్వానికి ఆధిపత్య కులాలు ఏం చెప్పినా తప్పుడు ఆలోచన చెప్పిన వీళ్ల మాటలు వినేవారు బ్రిటిష్ ప్రభుత్వం దగ్గర కొలువులు అధిపత్య కులాలు ఉండేవారు పూర్వం ఎలాంటి శిక్షలు ఉండేవంటే అవి బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో కూడా అవే ఉండేవి. బ్రిటిష్ ప్రభుత్వం అందరికి సమానమైన శిక్షలు ఉండాలని చట్టాలను తీసుకువచ్చారూ నేరం చేసిన వారి శిక్ష అనేది అందరికీ సమానంగా ఉండాలని 1860లో భారత శిక్షాస్మృతి ఇండియన్ పీనల్ కూడా ఐపిసిగా ఈ యొక్క చట్టాలు భారతదేశంలో గొప్ప మార్పు తీసుకురావడం సుమారు 200 యేండ్ల ఈ గొప్ప చట్టం తీసుకురావడం వల్ల ఆధిపత్య కులాలు ఆందోళన చెందే పరిస్థితి వచ్చింది. భారతదేశానికి 1947 ఆగస్టు 15 రోజున స్వాతంత్రం వచ్చింది. భారతదేశంలోని అన్ని కులాల సముదాయాన్ని భారత రాజ్యాంగం లో నాలుగు భాగాలుగా ఎస్సి, ఎస్టీ, బీసీ మరియు ఓసి కులాలుగా విభజించి 1950 జనవరి 26 రోజున నుండి అమలులోకి వచ్చింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచన చేసినారు.భారత రాజ్యాంగంలో ఈ క్యాటగిరిని ఆమోదం తెలపడం జరిగింది. భారత దేశ పౌరులందరికీ రాజ్యాంగంలో హక్కు కల్పించారు.ఈ సామాజిక పీడన నుండి విముక్తి పొందేందుకు, ఆత్మగౌరవం కోసం అనేకమంది దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. అయితే, మతం మారినంత మాత్రాన వారి సామాజిక స్థితిగతులు లేదా వారిపై జరిగే వివక్ష మారలేదు. ఈ నేపథ్యంలో, దళిత క్రైస్తవులను కూడా ఎస్సీ (ఎస్ సి )లుగా గుర్తించాలనే డిమాండ్ కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసమే కాదు, అది ఒక ప్రాథమిక మానవ హక్కుల పోరాటం. భారత రాజ్యాంగంలోని 1950 ఆగస్టు 10న నాటి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ కేవలం హిందూ మతంలోని దళితులకే ఎస్సీ హోదాను పరిమితం చేసింది. 1950 ఆగస్టు 10న వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం, కేవలం హిందూ మతంలోని దళితులకు మాత్రమే (ఎస్సీ) హోదా కల్పించబడింది.హిందూయేతర మతాలకు వర్తించదు ఆ మతాలు సిక్కు, బౌద్ధం, జైన, పార్శి, ముస్లిం, క్రిస్టియన్ మతాలు.1953లో దళిత సిక్కుల కోసం పోరాటం చేసిన నాయకుడు తారాసింగ్ అనేక ఉద్యమాలు చేసి 1955లో కాకా కలేకర్ కమీషన్ ద్వారా (1956) లో దళిత సిక్కులు ఎస్సి హోదాను.సాధించుకొన్నారు.40ఏండ్లు పోరాటం చేసిన దళిత బౌద్ధలు (1990) ల్లోని ఎస్సి హోదాను సాధించుకున్నారు. అయితే, క్రైస్తవ మతాల్లోని దళితులకు మాత్రం నేటికీ 76ఏండ్లు ఈ హక్కు నిరాకరించబడుతోంది. ఇది భారత రాజ్యాంగం ప్రసాదించిన 'సమానత్వ హక్కు' (ఆర్టికల్ 14) , ఏ పౌరునికి కేవలం మతం, జాతి, కులం, లింగం,జన్మస్థలం ఆధారంగా రాష్ట్రం వివక్ష చేయకూడదు (ఆర్టికల్ 15) మరియు 'మత స్వేచ్ఛ' (ఆర్టికల్ 25) చెపుతున్నది .(ఆర్టికల్ 19) భావప్రకట స్వేచ్ఛకు భంగం కలుగద్దు ప్రాథమిక హక్కులకు భంగం కలుగద్దు అని భారత రాజ్యాంగం చెపుతుంది.1950 ఆగస్టు 10న 8నెలలు తరువాత ఆధిపత్య కులాలకు చెందిన మొట్టమొదటి భారతదేశ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ గారు ,మొట్టమొదటి ఈ దేశ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారు,మొట్టమొదటి ఈ దేశ హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు,సహాయ మంత్రి వి.యం అయ్యంగార్ గార్ల కుట్రలకు బలైన జాతి దళితులు ఎస్సిలు మాత్రమే భారత రాజ్యాంగం విరుద్ధంగా ఎస్సీ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వల్ల దళితులకు మత స్వేచ్ఛ లేదు. ఓసి కులాలు (బ్రహ్మణ, వైశులు, రెడ్లు, వేలుమ, కమ్మ, బనీయన్ సుమారుగా 40కులాలు) ,బీసీ కులాలు ( కాపు, గౌడ్, ముదిరాజ్, పద్మశాలి, యాదవ్, మంగలి నాయి బ్రాహ్మణ, వడ్రంగి చాకలి, పెరుక సుమారు 130 కులాలుగా),దళితులతోటి సామాజిక వివక్షతకు గురైన ఎస్టీ కులాల (లంబాడా, కోయ, గోండు, ఆదివాసీలు 30కులాలు) వారు చర్చ్ లకు వెళ్లితే,క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారి యొక్క క్యాటిగిరేషన్ మారదు, ఉద్యోగం పోదు, కులం మారదు కానీ దళితులు (ఎస్సి లు మాదిగ, మాల, డక్కలి, చిందుమాదిగ , బేడా జంగాలు, బైండ్లా, న్యాతకని 59 కులాలు) చర్చ్ లకు వెళ్లితే, క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే కులం మారి క్యాటిగిరేషన్ మారుతుంది ఉద్యోగం పోతుంది ఇది అన్యాయం చర్య కాదా" దళితులకు ఒక న్యాయం, ఆధిపత్య కులాలకు ఒక న్యాయమా" అందుకే దళితులు ఐక్యత ఉండి మత స్వేచ్ఛ రాజ్యాంగం హక్కు ను, దళిత క్రైస్తవులు ఎస్సీ హోదాను సాదించుకోవాలని పోరాటం జరుగుతుంది.కానీ వాస్తవం ఏమిటంటే గ్రామీణ ప్రాంతాల్లో ఒక వ్యక్తి మతం మారినప్పటికీ, సమాజం అతన్ని దళితుడిగానే చూస్తుంది. కుల వివక్ష అనేది మతాతీతమైన సామాజిక రుగ్మతగా కొనసాగుతూనే ఉంది. మరోవైపు మతం మారిన దళితుల ఆర్థిక స్థితిగతుల్లో పెద్దగా మార్పు రాలేదు. వారు నేటికీ అట్టడుగు వర్గాలుగానే జీవిస్తున్నారనేది నగ్నసత్యం. ప్రభుత్వ రిజర్వేషన్లు అందక దళిత క్రైస్తవులు నిర్లక్ష్యం చేయబడుతూనే ఉన్నారు. ?భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమానత్వం, ఆర్టికల్ 25 ప్రకారం మతపరమైన వివక్ష ఉండకూడదని చెబుతోంది. కేవలం మతం ప్రాతిపదికన ఎస్సీ హోదాను నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని మేధావుల వాదనలో సత్యం ఉందనేది గుర్తించారూ . 2004 లో కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న అప్పటి దేశ.ప్రధాని మన్మోహన్ సింగ్ గారు జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ వేసి 2007 వరకు పూర్తిగా అధ్యయనం చేసి ఎస్సీ జాబితాలో చేర్చాలని స్పష్టంగా సిఫార్సు చేసింది.కేజీ బాలకృష్ణ కమిషన్ దళిత క్రైస్తవులకు న్యాయం చేసే విధంగా రిపోర్టు కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తాదని ఆశిస్తున్నాం.కులం అనేది పుట్టుకతో వచ్చేదని, అది మత మార్పిడితో పోదని ఈ కమిషన్ పేర్కొంది. ఈలెక్కన దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించకుంటే తీరని అన్యాయం చేయడమే అవుతుందని ప్రభుత్వాధినేతలు గుర్తించాలి. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం అంటే అది ఎవరికో ఇచ్చే దానం కాదు, అది దశాబ్దాలుగా జరుగుతున్న చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడం. కులం అనేది భారతీయ సమాజంలో ఒక చేదు నిజం. మతం మారినంత మాత్రాన కుల వ్యవస్థలో పేరుకుపోయిన వివక్ష తొలగిపోదు కాబట్టి, దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించడం ద్వారానే వారికి నిజమైన సామాజిక న్యాయం జరుగుతుంది."మతం వ్యక్తిగతం - కులం సామాజికం.సామాజిక వివక్ష ఉన్నంత కాలం ఎస్సీ హోదా దళిత క్రైస్తవుల హక్కు." "మత స్వేచ్ఛ రాజ్యాంగం హక్కు" కాబట్టి దళిత క్రైస్తవుల ఐక్యత పోరాటం అనివార్యం అవుతున్నది. ?ఈ సుదీర్ఘ పోరాటంలో దళితునికి మత స్వేచ్ఛ హక్కు ను విజయం సాధించాలంటే దళితులు ,దళిత క్రైస్తవ సమాజం ఐక్యంగా ఉండటం ఎంతో అవసరం.?మన మూలాలు దళితత్వంలో ఉన్నాయని గుర్తించి, ఇతర దళిత సోదరులతో కలిసి పోరాడాలి.తమ హక్కుల గురించి గొంతెత్తాలి. నాయకత్వాన్ని నిర్మించుకోవాలి.- క్రైస్తవ సంస్థలు కూడా తమలోని దళిత క్రైస్తవుల సమస్యలను గుర్తించి బాసటగా నిలువాలి. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చి గుర్తింపు ఇచ్చేలా ఐక్యంగా ముందుకు సాగాలి. ఈనేపథ్యంలో గత కొంతకాలంగా దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని "దళిత క్రైస్తవ ఐక్యవేదిక " గొంతెత్తున్న విషయం తెలిసిందేలి. ఇప్పటికే అనేక సభలు, సమావేశాలు నిర్వహించి దళిత క్రైస్తవులను ఒక తాటి మీదికి తీసుకొచ్చి దళిత క్రైస్తవుల హక్కుల సాధించుకోవాలి ఈర్ల కుమార్ మాదిగదళిత క్రైస్తవ ఐక్యవేదిక (డిసిఐవి)వ్యవస్థాపక అధ్యక్షులు సెల్: 7680874359.

# కాకతీయ యూనివర్సిటీ (ఎన్ ఎస్ ఎస్ )వారము రోజుల క్యాంపు 29-3-26 నాటికి 6 రోజులు పూర్తి





**(కేయూ జై భీమ్ న్యూస్)**

(ఎన్ ఎస్ ఎస్ ) వారము రోజుల క్యాంపులో భాగంగా ఈ రోజు యూనివర్సిటీ క్యాంపస్ లో వీసీ బిల్డింగ్ నుండి కెమిస్ట్రీ బిల్డింగ్ వరకు చేయడం జరిగింది అని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కుమార్ తెలిపారు రోడ్ ఊడ్చి క్లీన్ చేశారు రోడ్డు కు రెండు ప్రక్కల పిచ్చి చెట్లను తీసి వేసి చెత్త చెదారాన్ని తీసి వేయడం జరిగింది 6 వ రోజు బీపీడీ (ఎన్ ఎస్ ఎస్ ) క్యాంపు కి (ఎన్ ఎస్ ఎస్ ) కోఆర్డినేటర్ కె యు ప్రొఫ్ యీసం నారాయణ గారు హాజరు అయ్యి (ఎన్ ఎస్ ఎస్ ) ని నాట్ మీ బట్ యు అనే మోటో ఏదైతే వుందో అది మీరే అని (ఎన్ ఎస్ ఎస్ )వాలంటీర్లను పొగడడం జరిగింది అలాగే తప్పు త్రోవలో నడుస్తున్న నేటి యువత ను తీర్చి దిద్దే బాధ్యత మీ పై వుందని ప్రొఫ్ నారాయణ వాలంటీర్స్ తో అన్నారని డాక్టర్ కుమార్ తెలిపారు ఈ ప్రోగ్రామ్ కు బి సి సెల్ డైరెక్టర్ బుడిగా సతీష్ కూడా పాల్గొని మన పరిసరప్రాంతాల్లో చెత్త చెదారాన్ని ఏవిధంగా తొలగిస్తున్నారో మన దేశములో వుండ బడే యువత లో ఉన్న వక్ర మార్గములో నడిచే చెత్తను కూడా పార ద్రోలి తొలగించి దేశ అభి వృద్ధికి తోడ్పడాలని బుడిగా సతీష్ గారు వాలంటీర్స్ అన్నారు ఈ రోజు (ఎన్ ఎస్ ఎస్ ) శిబిరానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి భాస్కర్ మరియు (ఎన్ ఎస్ ఎస్ )వాలంటీర్స్ ఈశ్వర్ ,శ్రీహరి భార్గవి ,రమేష్ ,ప్రభేష్,శాలిని ,లతా సరిత ,ముత్యం వెంకటేష్ ల లీడర్షిప్ లో ఘనంగా జరిగింది . వారము రోజుల క్యాంపు 29-3-26 నాటికి 6 రోజులు పూర్తి (ఎన్ ఎస్ ఎస్ ) వారము రోజుల క్యాంపులో భాగంగా ఈ రోజు యూనివర్సిటీ క్యాంపస్ లో వీసీ బిల్డింగ్ నుండి కెమిస్ట్రీ బిల్డింగ్ వరకు చేయడం జరిగింది అని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కుమార్ తెలిపారు రోడ్ ఊడ్చి క్లీన్ చేశారు రోడ్డు కు రెండు ప్రక్కల పిచ్చి చెట్లను తీసి వేసి చెత్త చెదారాన్ని తీసి వేయడం జరిగింది 6 వ రోజు బీపీడీ (ఎన్ ఎస్ ఎస్ )క్యాంపు కి (ఎన్ ఎస్ ఎస్ ) కోఆర్డినేటర్ కె యు ప్రొఫ్ యీసం నారాయణ గారు హాజరు అయ్యి (ఎన్ ఎస్ ఎస్ ) అంటే ని నాట్ మీ బట్ యు అనే మోటో ఏదైతే వుందో అది మీరే అని (ఎన్ ఎస్ ఎస్ )వాలంటీర్లను పొగడడం జరిగింది అలాగే తప్పు త్రోవలో నడుస్తున్న నేటి యువత ను తీర్చి దిద్దే బాధ్యత మీ పై వుందని ప్రొఫ్ నారాయణ వాలంటీర్స్ తో అన్నారని డాక్టర్ కుమార్ తెలిపారు ఈ ప్రోగ్రామ్ కు బి సి సెల్ డైరెక్టర్ బుడిగా సతీష్ కూడా పాల్గొని మన పరిసరప్రాంతాల్లో చెత్త చెదారాన్ని ఏవిధంగా తొలగిస్తున్నారో మన దేశములో వుండ బడే యువత లో ఉన్న వక్ర మార్గములో నడిచే చెత్తను కూడా పార ద్రోలి తొలగించి దేశ అభి వృద్ధికి తోడ్పడాలని బుడిగా సతీష్ గారు వాలంటీర్స్ అన్నారు ఈ రోజు (ఎన్ ఎస్ ఎస్ ) శిబిరానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి భాస్కర్ మరియు (ఎన్ ఎస్ ఎస్ ) వాలంటీర్స్ ఈశ్వర్ ,శ్రీహరి.భార్గవి ,రమేష్ ,ప్రభేష్,శాలిని ,లతా.సరిత ,ముత్యం వెంకటేష్ ల లీడర్షిప్ లో ఘనంగా జరిగింది.

# బదిలీపై వెళుతున్న మంగపేట కార్యదర్శి సురేష్‌కు చిరు సన్మానం

మంగపేట పంచాయతీ కార్మికులు



**మంగపేట మార్చి 29: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఈ రోజు పారిశుధ్యకార్మికులు అందరు కలసి మంగపేట కార్యదర్శి బోట సురేష్ మంగపేట నుండి తుపాకులగూడెం ట్రాన్స్ఫర్ అవుతున్న సందర్భంలో పారిశుధ్యకార్మికులు అందరు కలసి మంగపేట కార్యదర్శి బోట సురేష్ కు సన్మానం చేయడం జరిగింది కార్యదర్శి మాట్లాడుతు మంగపేట లో పారిశుధ్యకార్మికులతో దగ్గర ఉండి ప్రతి గల్లీ గల్లీకి ఎక్కడ ఎ ప్రభుత్వం ఉన్న వారితో పని చేపించి శుభ్రంగా ఉంచడం జరిగింది అదే విదంగా గ్రామ పంచాయతీ పారుశుధ్య కార్మికులు మాట్లాడుతు మంగపేట మేజర్ గ్రామ పంచాయతీ లో గత రెండున్నారా సంవత్సరాలుగా మంగపేట గా పని చేసిన బోట సురేష్ మంగపేటలో గంపోనీగూడెం నుండి సినిమాహాల్ విది పోదుమూరు వాడాలలో ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్నది అని తెలియగానే వెంటనే స్పందించి అక్కడ ఉన్నటువంటి సమస్యను పరిష్కరించేవారు ఇలాంటి మా మంగపేట కార్యదర్శి వెళుతున్నారు అని తెలవగానే కార్మికులలో బాధ కలుగుతుంది ఇలా మాతో దగ్గర ఉండి పని చేపించినారో మమ్ములను అంత కంటే ఎక్కువ దగ్గరరికి చేరదీసి ప్రేమగా చుచుకున్నారు అనే బాధ పారిశుధ్య కార్మికులలో మిగిలిపోయింది అని బాధ పడుతున్నారు ఇట్టి కార్యక్రమం లో పారిశుధ్య కార్మికులు లంజపెల్లి రవి ప్రభాకర్ నర్సిమ్మూర్తి వీరాస్వామి పుల్లాయ్య సత్తనపెల్లి అలివేలు నర్సమ్మ లక్ష్మి మైబుబి సమ్మయ్య రాజేశ్వరావు పెండట శ్రీనివాస చారి సమ్మయ్య సత్యం పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల పోరం ములుగు జిల్లా అధ్యక్షులుగా పోరిక గోవింద్ నాయక్



**ములుగు మార్చి 29: జైభీమ్ న్యూస్**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం ములుగులో జిల్లా కమిటీ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులుగా పోరిక గోవింద్ నాయక్ ప్రధాన కార్యదర్శి గా చంటి భద్రయ్య ఉపాధ్యక్షులుగా కుంట ఏడుకొండలు , ముంజాల బిక్షపతి లను నియమించడం జరిగింది.మిగతా పాత కమిటీ యధావిధిగా కొనసాగును ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఉద్యమాన్ని సరియైన మార్గంలో మరింత ఉధృతం చేస్తూ ముందుకు తీసుకొని వెళ్లేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరంతరం పోరాటం చేయాలని సూచించారు.నా నియామకానికి సహకరించిన ఉద్యమకారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబ రావు ఉమ్మడి జిల్లా మహిళా ఛైర్మెన్ కాంధికట్ల జయ, మహిళా నాయకురాళ్ళు సంధ్యారెడ్డి , బత్తుల రాణి , అబ్బా గోపాల్ రెడ్డి , దగ్గు ప్రభాకర్ రావు , మెడుదుల వెంకన్న , చందూలాల్ , సురేష్ , బోరాల రాజేశ్వర్ రావు , సర్ధార్ పాషా, గాదె శ్రీనివాస చారి , పప్పు వెంకట రెడ్డి ,వాసుదేవమూర్తి , ఉట్ల మోహన్ ,దేవిరెడ్డి మధుసూధనరెడ్డి , ఎండి అక్బర్ , మారాటి రవీందర్ ,చుక్క గట్టయ్య ,కోండి రమేష్ , కామ కృష్ణమూర్తి , రత్నం సంజీవ , జరుపుల రమేష్ , చిగురు దేవేందర్ , గుండె సరోజన ,వెంకన్న , ఆనంద్ ,యాకుబ్ పాషా , రేల శ్రీను ,ప్రసాద్ , కోమురే రమేష్ ,కంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ మండల కమిటీల నియామకం



**హన్మకొండ, 29 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలనే లక్ష్యంతో మండల కాంగ్రెస్ కమిటీలను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఎంగాల వెంకట్ రామ్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా మార్చేందుకు, ప్రజల సమస్యలను సమర్థంగా పరిష్కరించేందుకు మండల స్థాయి కమిటీలు కీలకంగా పనిచేయనున్నాయని ఆయన పేర్కొన్నారు. నియమిత నాయకులు గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ విధానాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో భీమదేవరపల్లి మండలానికి బొమ్మనపల్లి ఆరిక రెడ్డి, గొల్ల రాజేశ్వర్, ఎల్లమ్మలను నియమించగా, ఎల్కతుర్తి మండలానికి పెద్ద వెంకటేశ్వర్లు గౌడ్, బోజ్జపల్లి ఆరిక ముక్తీర్‌ను నియమించారు. అదనంగా, మండల కమిటీల్లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులు, ట్రెజరర్లు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు వంటి పలు పదవులకు కూడా నియామకాలు చేసినట్లు వెల్లడించారు. ఈ నియామకాలతో పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర రాజకీయ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీకి ఇది బలాన్నిస్తుందని ఎంగాల వెంకట్ రామ్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆదివాసి ముద్దుబిడ్డ మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య పై తప్పుడు ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఖబడ్దార్

అంటున్న మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు



**మంగపేట మార్చి 29: జైభీమ్ న్యూస్**

ప్రభుత్వ గిరిజన చట్టాలు అమలు కాకుండా అడ్డుపడి ఆదివాసి గిరిజనులను మోసం చేసి భూములు పట్టలు వేసుకున్న దొంగ చేట్టుపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఖబర్దార్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు తప్పు చేయడం బాధ్యత గొప్ప వీరయ్య తప్పు చేయడు మంగపేట మండలం షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతం గిరిజన ప్రాంతం దశాబ్దాలుగా గిరిజనులను మోసం చేయడం గిరిజన గిరిజననేతలు అన్నదమ్ముల ఎలాగా అవుతారు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు చెప్పాలి 23 రెవెన్యూ గ్రామాలలో గిరిజనులు లేరు అంటూ 1973 నుండి గిరిజనులపై హైకోర్టులో సుప్రీంకోర్టులో కేసు నమోదు చేయడం అన్నదమ్ముల్లాగా ఎలా అవుతారు చేట్టుపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పేరుతో గిరిజనులకు చందవలసి భూములు నీవు పట్టా చేసుకోవడం అన్నదమ్ములగా ఎలా అవుతారు గొప్ప వీరయ్య ఒక ఉపాధ్యాయుడు అయి ఉండి భారత రాజ్యాంగం ప్రభుత్వ గిరిజన చట్టాలు అమలు చేయాలని పనిచేస్తున్నాడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు నీకు ఇక్కడ రైతు హక్కు లేకున్నా భూములు పట్టా ఎలాగా చేసుకున్నావు మీ కాంగ్రెస్ పార్టీ తప్పులు గొప్ప వీరయ్య భయపెట్టినందున గొప్ప వీరయ్య పై తప్పుగా రాస్తావా స్థానిక ఎస్సైలకు తహసిల్దార్లకు తప్పుడు సమాచారం. గొప్ప వీరయ్య పై ఇవ్వడం తెలుసా తప్ప భారత రాజ్యాంగం ఏమి చెప్పుతుంది ఎప్పుడు అయినా ఆలోచన చేయలేదు గిరిజనుల భూములు దోచుకోవడం నేర్చుకున్నారు గత 20 సంవత్సరముల నుండి గొప్ప వీరయ్య పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు కానీ ఏయే రోజున నిజం వాస్తవము నిరూపించలేదు గొప్ప వీరయ్య అనే వ్యక్తి తప్పు చేయలేదు తప్పు చేయడు కూడా వారికి ఆలోచన లేదు మంగపేట మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కొంతమంది మాల కులం వారు అక్రమము ఆక్రమించుకొని ఐదు లక్షలకు 10 లక్షలకు 20 లక్షలకు 30 లక్షలకు 40 లక్షలకు అమ్ముకోవడాని బయట పెట్టిన గొప్ప వీరయ్య పై చెప్పడం నేర్చుకున్నాం తప్ప ఆరోపణలు చేయడం నేర్చుకున్నారు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అంటారు అంబేద్కర్ జైపాల్ సింగ్ రాజ్యాంగ నిర్మాతల హక్కులు ప్రభుత్వ చట్టాలు అమలు కాకుండా అడ్డుపడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆదివాసి హక్కుల సమాజానికి తొక్కి ఆదివాసి విలువైన హక్కు అణగతొక్కి పైకి మంచివాడిగా అటన మాకు లేదు ఎన్ని దొంగ పనులు చేశావు మాకు తెలియదా 1359 పస్లీ గిరిజన చట్టాల ప్రకారము వరంగల్ జనగాం నుండి పత్రిక ప్రకటన ఇస్తే చెల్లుబాటు అవుతుంది గిరిజన ప్రాంతంలో ఉండి పత్రిక ప్రకటన ఇస్తే చెల్లదు 1359 పస్లీ గిరిజన చట్టం ప్రకారము చెట్టుపల్లి వెంకటేశ్వర్లు గిరిజన ప్రాంతంలో నిషేధింపబడ్డారు చేట్టుపల్లి వెంకటేశ్వర్లు నీవు గిరిజనులకు చేసిన మంచి పనులు చూపించు గెద్దిన ప్రాంతము అక్రమముగా వివాసము ఉండి గిరిజనుడై గొప్ప వీరయ్య పై తప్పుగా మాట్లాడుతున్నావు అంటే పెద్ద దొంగ అని తెలిసిపోతుంది 20 సంవత్సరముల నుండి గొప్ప వీరయ్య పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు కానీ ఒకరోజు గొప్ప వీరయ్య తప్పు అంటూ నిరూపించలేదు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు చెప్పుకోవడం తప్ప ఏమి లేదు గిరిజనులను మోసంబి చేయడం జరిగిన చట్టాలు అమలు కాకుండా మోసం చేయడం నీ జీవితం 1986 1987 సంవత్సరంలో ఎన్టీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1/59,1/70 గిరిజన చట్టాలు రద్దు చేయాలి అన్నవారు మహానుభావుడు ఎలా అవుతారు అంటున్న మన్యసీమ పరిరక్షణ సమితి డోలు రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు,తోలేం సుధాకర్, గొప్ప చంద్రకాంత్, పున్నెం రాములు, అనేబోయిన సమ్మయ్య, చాద హరిబాబు, దళిత సంఘం నాయకులు పరీక శ్రీను, గుగ్గిళ్ళ సురేష్, ఇసంపెల్లి సురేందర్, మన్య సీమ పరిరక్షణ సమితి మహిళ నాయకురాలు ఇరుప అరుణ, తొలేం సౌమ్య, పులుసు సావిత్రి, కుమారి, లావణ్య, సంధ్య, జ్యోతి, రజిని, మన్య సీమ మండల నాయకులు తాటి నాగరాజు, కొమరం రవి, జబ్బ నరేష్, చీమల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# సమస్యలపై సమరం.. కలెక్టర్‌తో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కాందారి జనార్దన్ కీలక చర్చలు

**హన్మకొండ, మార్చి 28, 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కాందారి జనార్దన్ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ను కలిసి విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా హాసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామంలోని హరిజన మత్స పారిశ్రామిక సంఘానికి సంబంధించిన భూమి వివాదాన్ని అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు. సంఘం కోసం గతంలో కొనుగోలు చేసిన భూమిని ఒక వ్యక్తి అక్రమంగా కబ్జా చేసి, తప్పుడు రిజిస్ట్రేషన్ ద్వారా తన పేరిట మార్చుకుని అనుభవిస్తున్నాడని జనార్దన్ ఆరోపించారు. ఈ భూమి సుమారు 250 మంది పేద సభ్యుల జీవనాధారానికి సంబంధించినదని, వారి హక్కులను హరించే విధంగా జరిగిన ఈ అక్రమంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆక్రమణదారుడిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని భూమిని తిరిగి సంఘానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యను ఆలస్యం చేయడం వల్ల బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, “న్యాయం ఆలస్యం అయితే అన్యాయం అవుతుంది” అని జనార్దన్ స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అదే సమయంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత, దెబ్బతిన్న రహదారులు, వైద్య సేవల లోపం, విద్యా సదుపాయాల కొరత వంటి అంశాలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వివరించారు. ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ అంశాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మడిపల్లి భూమి వివాదాన్ని ప్రాధాన్యంగా తీసుకుని సమగ్ర విచారణ జరిపిస్తామని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా రెవెన్యూ మరియు సంబంధిత శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే తాగునీరు, రహదారులు, వైద్య, విద్యా సదుపాయాల మెరుగుదలకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిస్తామని తెలిపారు. జిల్లా యంత్రాంగం ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం తాను నిరంతరం పోరాటం కొనసాగిస్తానని కాందారి జనార్దన్ పేర్కొన్నారు. ఈ భేటీతో బాధితుల్లో ఆశలు నెలకొన్నాయి. అధికారులు త్వరితగతిన స్పందించి న్యాయం చేస్తేనే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు, సొసైటీ అధ్యక్షులు కాందారి ఆంజనేయులు, కార్యదర్శి సంద్ర రంజిత్ కుమార్, బందెల చిన్నక్క, చిట్యాల సుగుణ, కాందారి విద్యాసాగర్, చిట్యాల బాలకిషన్, కల్లిపెల్లి రాజు, బూర సురేందర్, సంద్ర బాబు, రేణికుంట్ల సురేందర్, అశోక్, బాలరాజు, కాందారి మొగిలి, కాందారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

